# శిక్ష కుదిరింది

బండారు లక్ష్మి



"కమలా, క–మ–లా కమ్లా"

కృష్ణమూర్తి అరుపులకు వంటింట్లోంచి గబగబా పరిగెత్తు కొచ్చింది కమల, 'ఏం కొంపలంటుకున్నాయో' అనుకుంటూ.

"ఈ తెల్ల వెంట్రుక కొద్దిగ లాగెయ్యవోయ్!" అన్నాడు కృష్ణమూర్తి మొహం అదోలా పెట్టి "తెల్ల వెంట్రుక కాదండీ మూర్తిగారూ ముసలి వెంట్రుక" చేతులు తుడుచుకుంటూ వుడకించి కమల దగ్గరగా వచ్చి 'పలితకేశమును' పెకలించే పనికి ఉపక్రమించింది

"అదే పొరపాటు దెరీజే లాటాఫ్ డిఫెరెన్స్ బిట్వీన్ తెల్ల వెంట్రుక అండే ముసలి వెంట్రుకా" అంటూ కమల నడుం చుట్టూ చెయ్యి వేసి బిగించి, ఆమె గుండెలకే తల ఆన్చాడు దొరికిందే సందని కృష్ణమూర్తి.

"అమ్మయ్య ఇదిగో మీ శత్రువు. యిక వదలండి."

కృష్ణమూర్తి వదల్లేదు చేతులు యింకా బిగించాడు

"చూడండి కృష్ణమూర్తిగారూ! నేను కార్యేషు దాసీ, శయనేషు రంభా ... పోర్టు ఫోలియోలు నిర్వర్తిస్తున్నాను గాని, ప్రస్తుతము రంభని కాను. అంచేత మీరు నన్ను కరుణించి యీ ఖైదు విడిపిస్తే మీ కంచంలోకి శుభ్రమైన భోజనం వడ్డించ గలను. ఆ తరువాత మీ దయ." అతని తల నుంచి వచ్చే "క్రీమ్" వాసను ఆఘ్రాణిస్తూ అన్నది కమల అతని భుజం మీది చేతులు తీయకుండానే.

"కమలా, నీకు బొత్తిగా 'ఈస్థటిక్ సెన్సు' లేదోయ్."

"చిత్తం ! అందుకే చింతిస్తున్నాను." అంది కమల బాధగా ముఖం పెట్టి.

"మీ పంచేంద్రియాలూ బాగా పని చేస్తున్నాయి కదా! మీ ముక్కుకి వంటింటిలో నుంచి వచ్చే వాసన – పాలు పొంగిపోయి నప్పటిదో, పప్పు మాడిపోతున్న ప్పటిదో – తెలుస్తోందా ? అలాగే నిలబడి కదిలే ప్రయత్నం చెయ్యకుండా అడిగింది కమల !

అదిరిపడి ఆమె నగుం వొదిలేసేడు కృష్ణమూర్తి.

"తొందరగా మాడు పప్పు మాడువాస నొస్తే అసలు తినలేం" అంటూ దేవ తోయాడు గబాలున !

"ఏ వెధవపప్పు మాడిపోతే యేమారనుకు తినొచ్చు లెయ్యరూ! హుం ఆహా! ఎంత మంచి వాసనొస్తుందో?... నిన్న గీసుకున్న యీ గెడ్డం అకురాయిలా ఎంత బాగా వుందో? మిమ్మల్నిలా వదిలి నా కసలు ఆ "బ్లడీ" వంటింట్లోకి వెళ్ళబుద్ధి కావటం లేదు". నవ్వు నాపుకొంటూ చిలిపిగా చూస్తూ అతన్ని లేవనివ్వకుండా అన్నది కమల. కృష్ణమూర్తి దిక్కు మొహం వేసేడు.

"ఇంత రసవత్తర ఘట్టాన్నొదిలేసి మాడిపోతున్న పప్పు గురించి ఆలోచిస్తున్నారా! మీ కసయా..."

"ఈస్థటిక్ సెన్సు లేదు... సరేనా? మాటకుమాట అప్పజెప్పేశావుగా యిక పో వంటింట్లోకి. నీ నోట్లో నోరు పెట్టడం నాదే బుద్ధితక్కువ" మాట అందుకొని పూర్తిచేసేడు కృష్ణమూర్తి.

"మరే. యింత సేపట్నుంచి ఎదురు




ఎ.జెస్

రింగ్ సోలిన్

తామర, చిడుము మరియు ఎగ్జిమా
మున్నగు చర్మ వ్యాధులకు శ్రేష్ఠమైనది

SAGSONS CHEMICAL CO.,
MADRAS-81






కేశవర్ధినిని

మీరు తలకు రాసుకొనే నూనెలో కలిపి ఉపయోగిస్తే అధికంగా మంచి గుణాన్ని పొందుతారు. మీ తల వెంట్రుకలు ఒత్తుగా రోజు రోజుకీ పొడుగ్గా పెరుగుతాయి.

దక్షిణ భారతదేశపు సాంప్రదాయిక కేశ సౌందర్య రహస్యమే కేశవర్ధిని. మీరు వాడుకొనే తలనూనెలో కేశవర్ధినిని కలిపి ప్రతీ రోజూ తలకురాసి తల చర్మానికి అంటేటట్లు చేయండి. మీ తల వెంట్రుకలు ఊడి పోకుండా జేసి ఆరోగ్యవంతంగా అందంగా పెరిగించడానికి ఇదేమంచి మార్గము ఇప్పుడే కేశవర్ధినిని ఉపయోగించడం మొదలు పెట్టండి. కేశవర్ధిని సాధారణ తల నూనెకాదు. దీన్ని కొబ్బరినూనె లోనో లేక మీరు వాడే ఇతర తల నూనెలోనో కలిపి వాడాలి.

కేశవర్ధిని ప్రోడక్ట్స్, ఆర్కాటు రోడ్డు, మద్రాసు–600 087

OBM 3837/2 TG




గుండా నిలబడితే ఆఖరికి బుగ్గ మీద కూడా నోరాన్పలేదు గాని...''

''ఖర్మరా బాబూ! నాకివాళ కంచంలోకి అన్నంవొచ్చే యోగ్యత లేదు. సర్వర్ సాంబయ్యేగతి.'' తలపట్టు క్కూర్చున్నాడు మూర్తి.

''మాడిపోతున్నది పక్కింటివాళ్ళ పప్పు లెండి. మనపప్పు ''కుక్కర్''లో వుంది. అంచేత మీరు యీ చేతులు తీసేసి మళ్లీ ఓ అరగంట తలంతా శుభ్రంగా దువ్వేసుకోండి'' అంటూ బుగ్గగిల్లి మూర్తికి మళ్లీ ఆ అవకాశం యివ్వకుండా వంటింట్లోకి వెళ్లిపోయింది కమల.

తొమ్మిదిన్నరయింది. ఆఫీసుకెళ్ళడానికి సైకిలు క్రిందకు దించి ''ఏదో మర్చిపోయాను కమలా. మంచినీళ్ళు త్రాగడంలా వుంది'' అన్నాడు కృష్ణమూర్తి సాగనంపడానికి వచ్చిన కమలతో.

''మీరు మర్చిపోయింది నా దగ్గర పదిలంగా వుందిగాని, ఈ వక్కపొడి వేసుకొని యిక బయలుదేరండి. టైమయ్యే వరకూ సరసాలాడడం మళ్లీ ఆదరా బాదరా సైకిలు తొక్కడం...''బెదిరించింది కమల.

''అసలు కమలా? నువ్వు నాకు మొగుడివా, నేను నీకు మొగుడినా''నెమ్మదిగా అడిగాడు కృష్ణమూర్తి సీరియస్ గా మొహంపెట్టి.

''సాయంత్రం తొందరగా వచ్చెయ్యండి ఆ సంగతేదో తేల్చేద్దాం. మీరిక సైకి లెక్కకపోతే అందరిళ్లల్లోనూ పనులాగిపోతాయి. ఆడ తలకాయలన్నీ కిటికీల దగ్గరకొచ్చేసేయి!'' దిగులుగా ముఖం పెట్టి అంది కమల.

ఎదురింటి కిటికీలోంచి ఒక రామారావు తినేసేలా చూస్తున్నాడు.

''ఐదింటికే, వంట చేసేసి సిద్ధంగా వుండు'' అంటూ కన్నుగీటి హుషారుగా సైకిలెక్కి వెళ్లిపోయాడు కృష్ణమూర్తి.

తలుపులు వేస్తూ యథాలాపంగా ఎదురింటి వైపు చూసింది. అతనింకా అలాగే చూస్తున్నాడు కాళ్ళురెండూ ఎవరో అక్కడే కొట్టేసినట్టు. కమలకు అసహ్యం పుట్టుకొచ్చింది. తలుపు భడాయిమని శబ్దంచేస్తూ వేసి, వచ్చి మంచం మీద

పడుకుంది. మంచంమీది తలగడ సువాసన కొడుతోంది. కృష్ణమూర్తి తలపుకొచ్చేడు. పేరు కృష్ణమూర్తిగాని, ఎంత సంస్కారవంతుడు. మొన్నెప్పుడో... "మీకేం ఆఫీసులో టైపిస్టుతో సరసాలాడుతూ కూర్చుంటారు. నాకిక్కడేం తోచడం లేదు." అంది నవ్వుతూ, కృష్ణమూర్తి బాధగా మొహం పెట్టి.

"అలా అనకు కమలా, మీ ఆడవాళ్ళని మీరే తక్కువగా అంచనావేస్తే మగవాళ్ళేం గౌరవిస్తారు చెప్పు. ఏదో యింట్లో సహాయంగా వుంటుందని వుద్యోగం చేస్తారుకాని మొగాళ్ళతో సరసాలాడ్డానిక్కాదు. ఏం మాట్లాడితే ఏ అర్థాలు తీస్తారోనని వాళ్ళు చాలా జాగ్రత్తగా వుంటారు. ఎక్కువ మాట్లాడితే వాగించడానికి చూస్తారు. తక్కువ మాట్లాడితే తలబిరుసు, పొగరు అంటారు. పాపం ఆడవాళ్ళు ఆఫీసులో వుద్యోగం చెయ్యడం కత్తిమీద సాములా వుంటుంది." అన్నాడు సానుభూతిగా.

కమల చాలా నొచ్చుకుంది. ఆడవాళ్ళ గురించి చదువుకొని కూడా చటుక్కున అలా మాట్లాడేసి నందుకు.

ఇల్లంతా సర్ది మొహం కడుక్కొని 'వోడ్‌హౌస్' నవల తీసింది కమల కాసేపు చదువుకోవచ్చని.

పుస్తకం యింకా తెరవనేలేదు "కమలక్కా నిద్రపోయావా" అంటూ వచ్చింది రాధ; ఎదురింటి రామారావు భార్య.

అంతకు ముందున్న యిల్లు సౌకర్యంగా లేదని నానా యాతనపడి ఈ యిల్లు సంపాదించాడు కృష్ణమూర్తి. అన్ని సౌకర్యాలూ వుండి ఎక్కచ్చిగా వున్న ఈ యింట్లోకి రావడం, వాళ్ళాయనకు ఆఫీసరు ప్రమోషన్ వొచ్చినంత సంబరం కలిగించింది కమలకు. వచ్చిన మర్నాటినుంచే రామారావు చూపుల వేట ప్రారంభమయింది. మూడవ నాటి నుండి రాధ రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఈ రామారావు చూపుల్లేక పోతే లొకాలిటి కూడా చక్కగా వుంది అనుకుంది కమల.

రాధ పచ్చని శరీరంతో, కొంచెం పొట్టిగా గున్నమామిడిలా వుంటుంది. రామారావు ఆఫీసు కెళ్ళగానే యిల్లు సర్దేసి తాళంవేసి కమల దగ్గరకొచ్చి ఒక గంట



మచిలీపట్నం, స్పందన సాహితీ సమాఖ్య వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి కళాప్రపూర్ణ డా. దాశరథి. వేదికపై కావిలిపాటి విజయలక్ష్మి, బి. వి. యస్. అచ్యుతవల్లి, సభాధ్యక్షులు శ్రీ ముమునూరి జగన్నాథరావు, శ్రీ విహారిలను చూడవచ్చును.

కబుర్లుచెప్పి ఆవలింతలు రాగానే యింటి కెళ్ళి నిద్రపోవడం రాధ దినచర్య అయిపోయింది.

"నువు చక్కగా సన్నగా సైరాబానులా వుంటావక్కా" అంది రాధ కుర్చీలో మఠం వేసుక్కూర్చొని.

ఆ మాటలు ఆవిడవి కానిపించి "సైరాబానెవరు రాధా" అంది కమల కుతూహలంగా రాధ కళ్ళల్లోకి చూస్తూ.

"హిందీ సినిమాల్లో వేస్తుందిట గదూ. దిలీప్‌కుమార్ భార్యట" అంది రాధ నాకు తెలియదనుకున్నావా అన్నట్టు మొహం పెట్టి.

"నీ కెవరు చెప్పేరు ?" యథాలాపంగా అడిగినట్టు అడిగింది కమల.

"ఇంకెవరు చెప్తారు ! మా ఆయనే" అంది నీకీమాత్రం తెలియదా అన్నట్టు మొహంపెట్టి రాధ.

మొన్న నొకసారి మిఠాయి వుండలు పెట్టి తినమంటే "తీపితింటే లావయిపోతారట కమలక్కా, నేను తినడం మానేసేను" అంది రాధ ఆ పని చెయ్యడం తనకేమాత్రం యిష్టం లేనట్టు మొహం పెట్టి. "నీకు సన్నబడదామన్న పాడు బుద్ధెందుకు పుట్టింది? నేను లావవ్వాలని నానా గడ్డి తింటున్నాను" అంది కమల నవ్వుతూ.

"మా ఆయన అస్తమానం లావైపోతున్నావ్. మీ కమలక్క చూడు చక్కగా సన్నగా ఎలావుందో అంటున్నారు. అందుకు నీలా సన్నబడదామని స్వీట్లు మానేశాను" అంది రాధ అమాయకంగా. పరీక్షగా చూస్తే రాధ కొద్దిగ చిక్కినట్టే కనిపించింది. కమల లోలోపలే నిట్టూర్చి పూరుకుంది.

కమల చిన్నప్పట్నుంచీ ఎండ కన్నెరుగనిది కాదు. కో ఎడ్యుకేషన్ కాలేజీలో చదివింది. మగపిల్లల చూపులు విసుర్లు చాలా సరదాగానే భరించేది.

చాలామంది అబ్బాయిలు కమలతో స్నేహానికి వుర్రూతలూగేవారు. కమల సినిమాకెళ్తుందని తెలుస్తే చాలు బాల్కనీలో కనీసం రెండు వరుసలు కాలేజీ కుర్రవాళ్ళతో నిండిపోయేవి. కమల తన గొప్పతనానికి అప్పుడప్పుడు గర్వపడేది కూడా ! యిప్పుడీ గొడవ మహా తలనొప్పిగా తయారయింది కమలకు. పెళ్ళి చేసుకొని కాపురం చేసుకుంటున్న మనిషి యింకో యిల్లాలి వైపు తినేసేలా చూస్తుంటే కమలకు కారం రాసుకున్నట్టుంటుంది. రామారావుకి కృష్ణమూర్తికి చెప్పి బుద్ధి చెప్పిస్తేనో ! నాకు కిటికీ దగ్గర నిలబడ్డం అలవాటు. మీ ఆవిడకోసం కాదు నేన్నిలబడత అంటాడేమో. అనవసరం గొడవా గోలాను. తన బి. ఎ. చదువు యిటువంటి సమస్యలు పరిష్కరించుకోడానికి ఏ మాత్రం పనికి రాలేదు. అనుకుంది కమల గట్టిగా నిట్టూరుస్తూ.

యింకో నాలుగు రోజులు పోయాక "కమలక్కా, నిన్న నువ్వేసుకున్న ముడిలాగ నాక్కూడా పెద్ద ముడి వెయ్యవూ" అంటూ పిన్నులూ, బన్ తీసుకొచ్చి ఎదురుగా కూర్చుంది రాధ.

నిన్న సాయంత్రం కమల పెద్దముడి వేసుకొని, చెవులకు రింగులు పెట్టుకొని

# తిక్క కుదిరింది

కృష్ణమూర్తి కూడా షాపింగ్ కెళ్ళింది. టర్నింగ్‌లో రామారావును చూసి "నువ్వు చూసేవా నాయనా, నీ కంటబడకుండా మాత్రం నాకు రోజు గడవడం లేదు" అనుకుంటూ విసుక్కుంది కమల.

"నీకు ముడి బావుండదు రాధా, రిబ్బన్‌తో కట్టుకొని వదిలేస్తే చక్కగా వుంటుంది" అంది కమల.

"నీకూ నాకూ నచ్చితే సరిపోయిందా. ఆయనకు నచ్చొద్దూ" అంది రాధ.

"ఆయనకు నచ్చేలా వుండడమేనా నీ పని. గంగిరెద్దులా అన్నిటికీ తలూపడానికి నీకు సిగ్గులేదూ. నువ్వేం తోలుబొమ్మవా ఎలా ఆడిస్తే అలా ఆడ్డానికి?" అంది తీక్షణంగా కమల. రాధ కళ్ళనిండా నీళ్ళు పెట్టుకుంది మాట్లాడకుండా.

"నిజమే రాధా. ఎవరి అందం వాళ్ళది. నీలా బొద్దుగా పచ్చగా అవ్వాలంటే మాత్రం నే నవ్వగలనా. నీ వుంగరాల జుట్టు నాకు కావాలంటే తెచ్చుకోగలనా, మీ ఆయనకు బుద్ధి లేకపోతే నీకైనా వుండొద్దూ" రాధ జుట్టు నిమురుతూ అంది కమల. రాధ కళ్ళు తుడుచుకొని చెప్పింది.

"రామారావు ప్రతిదానికి కమలను పోల్చి రాధను దెప్పుతాడట. ఆవిడ కట్టుకున్న చీర చూడు ఎంత అందంగా వుందో, నువ్వు కొంటావు బోల్డంత డబ్బుపోసి అమ్మమ్మ చీరలు. అసలు నీవు ఏ చీర కట్టినా ఆ చీర అందమే పోతుంది అంటాడట. ఆవిడ చూడు సన్నగా బొమ్మలా ఎలా వుందో. నువ్వు నడుస్తుంటే చిన్న ఏనుగుపిల్ల నడుస్తున్నట్టే" అంటాడట. రాధ మనసులో చాలా బాధపడుతూ చెప్పింది.

"అతను చెప్పినట్టు నువ్వు వింటున్నావు బాగానే వుంది. నువ్వు చెప్పినట్టు అతను వింటాడో లేదో అడిగి చూడు" అని చెప్పి పంపించింది రాధను.

"కమలక్క వేసింది ముడి బావుందా" మామూలుగా అడిగింది రాధ, ఆఫీసునుంచి వచ్చిన రామారావుకి కాఫీయిస్తూ.

"బ్రహ్మాండగా వుంది. నువ్వు రెండు జన్మలెత్తినా అలా వేసుకోలేవు. సినిమా కెళ్దామేమిటి" హుషారుగా అడిగాడు రామారావు.

"వెళ్దాం కాని..." అంటూ అర్థోక్తిలో ఆగిపోయింది రాధ.

"చెప్పు సంశయం ఎందుకు" ఆసక్తిగా అడిగాడు రామారావు.

"మీరుకూడానే, కమలక్క మొగుడు కృష్ణమూర్తిలాగ టకప్‌చేసుకొని, టై కట్టుకొని, బూటేసుకుంటే బావుంటుం దండీ" గారంగా అడిగింది రాధ.

రామారావు ముందు తెల్లబోయి రాధ వైపు అర్థం కానట్టు చూసేడు.

"నిజమేనండి, మీ రెప్పుడూ షర్టు బయటే వేసుకుంటారు. నిన్న తను నీలం ఫేంటులో తెల్లచొక్కా దోపుకుంటె ఎంత బావుంది. మీకూ వుందిగా నీలం ఫేంటు తెల్లచొక్కా" అమాయకంగా మొహం పెట్టి అంది రాధ. మీరు చెప్పినట్లల్లా వింటాను, ఈ ఒక్క కోర్కె తీర్చలేరా అన్నట్టుంది రాధ మొహం.

రామారావుకున్న బొజ్జమీద టకప్ చేసుకుంటే అసహ్యంగా వుంటుంది రెండు పొట్టలయినట్టు. బెలూన్ మధ్య దారం కట్టు కట్టినట్టు. కాలుతున్న యిస్త్రీపెట్టెతో చురకేసినట్టయింది రామారావుకి.


"నీమొహం ఎవడో కృష్ణమూర్తిలాగా, కన్నయ్యగాడిలాగా వుండవలసిన ఖర్మ నాకేం పట్టింది. నేను నేనులా వుండడమే నా కిష్టం. నువ్వాముడి విప్పేసి చక్కగా రిబ్బన్‌తో కట్టుకో. ఎవరో ముడేసుకున్నారని నువ్వు ముడేసుకోవడ మెందుకు? నడు సినిమాకెళ్దాం మనం యింకొకళ్ళని యిమిటేట్ చెయ్యవలసిన పనేవీ లేదు. మనం మనలాగే వుందాం" అన్నాడు రామారావు.

"మరి?" అని తిరగేసి అడగలేదు భారతనారీమణి రాధ. అమ్మయ్య అనుకుంటూ ముడి పిన్నులు తీయడం ప్రారంభించింది.

"తమ యింటివైపు చూడకుండా మెట్లు దిగిన రామారావుని, కష్టపడి వేయించుకున్న ముడివిప్పేసి, జుట్టును రిబ్బన్‌తో కట్టి ఠీవిగా నడుస్తున్న రాధను చూసి.

"పీడ తిక్కకుదిరినట్టుంది. అమ్మయ్య బ్రతికించావురా దేవుడా" అనుకుంది కమల తేలికపడ్డ మనసుతో.


డా. సి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య

హస్తప్రయోగాం వరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

74సం.గా అఖండ ప్రఖ్యాతిగాంచిన

నారసింహలేహ్యం

రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు

అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కల్గించు వాజీకరము.

1డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.

పి. శి. ఏ. అండ్ కో.,

పెరిదేపి 523273 (ప్రకాశంజిల్లా)

క్యాటలాగు ఉచితము, కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్సా విరేపనముతో చికిత్సను పొందండి — శస్త్రచికిత్స అవసరములేదు!